క్లుప్తంగా

శ్రీరంగనాథరాజు కృషి అభినందనీయం

పెనుగొండ: కొడమంచిలి గ్రామాభివృద్ధికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు చేసిన కృషి, సహకారం అభినందనీయమని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు, సర్పంచ్ సుంకర సీతారామ్ అన్నారు. గురువారం నిర్వహించిన పంచాయతీ సర్వసభ్య సమావేశంలో పాల్గొని పలు తీర్మానాలు ఆమోదించారు. సీఎం జగన్ ప్రభుత్వంలో నవరత్నాలు పథకాలు, ఇతర అభివృద్ధి పథకాలతో కొడమంచిలిలో రూ.45 కోట్లు నిధులు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, సభ్యులు నెక్కంటి రామకృష్ణ, చిలుకూరి శ్రీను, బొక్కా మల్లేశ్వరరావు, బొంతా సుబ్బారావు, పుచ్చకాయల నాగార్జున పాల్గొన్నారు.

బ్యాంకు బ్రాంచ్ తరలింపుపై నిరసన

పెనుమంత్ర: మండలంలోని నత్తారామేశ్వరంలోని యూనియన్ బ్యాంకును పెనుమంత్ర యూనియన్ బ్యాంకులో విలీనం చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆ బ్యాంకు ఖాతాదారులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకులో లాకర్లు కలిగి ఉన్న ఖాతాదారులకు అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఖాతాదారులు సర్పంచ్ వెలగల ధర్మారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తమనంపూడి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తీసుకెళ్లి నిరసనకు దిగారు. దీంతో గంటకు పైగా అత్తిలి–మార్టేరు రోడ్డులో ట్రాఫిక్ స్తంభించడంతో తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి సంఘటనా ఖాతాదారులతో చర్చించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని, తాత్కాలికంగా బ్యాంకు తరలింపును నిలుపుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఖాతాదారుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గోడి విజయ్ తెలిపారు.

రైతులకు వడ్డీ రాయితీ పంపిణీ

పాలకొల్లు అర్బన్: రైతులు తీసుకునే పంట రుణాలపై వడ్డీ రాయితీ (డివిడెండ్)ను నగదు రూపంలో అందజేయడం వల్ల రైతుల ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు ర్యాలి శివరామకృష్ణ ప్రసాద్ (సిద్ధాంతి) అన్నారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో సొసైటీ ఆవరణలో పాలమూరు, బల్లిపాడు, శివదేవునిచిక్కాల గ్రామాలకు చెందిన 900 మంది రైతులకు రూ.30 లక్షల నగదును గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు కాగిత ఏసురాజు (రాజేష్), తాడి రామారావు, సొసైటీ కార్యదర్శి ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా పాలన

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

పాలకొల్లు అర్బన్: అంబేడ్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పాలకొల్లు ఏఎంసీ ఆవరణలో గురువారం మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలను ప్రసాదరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ దళిత, బహుజనులకు రాజ్యాధికారం అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ ఏఎంసీ పాలకవర్గాల నియామకంలోనూ రిజర్వేషన్లు అమలు చేసి నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అన్న మాటను నిలబెట్టుకున్నారని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, ఏఎంసీ చైర్మన్ సాలా దేవి, వైస్ చైర్మన్ పెన్మెత్స వెంకట సూర్యనారాయణరాజు (డీటీడీసీ బాబు), ట్రస్ట్ బోర్డు సభ్యులు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, పట్టణ, మండల కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, ఎం మైఖేల్‌రాజు, పితాని చిన్న పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్: ఏఎంసీ ఆవరణలో గాంధీ, అంబేడ్కర్, డా.వైఎస్సార్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ముదునూరి ప్రసాదరాజు, గుడాల శ్రీహరి గోపాలరావు



పోడూరు: జిన్నూరులో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లను అందిస్తున్న ముదునూరి ప్రసాదరాజు, గుడాల గోపి

సచివాలయ వ్యవస్థ ఆదర్శవంతం

పోడూరు: సచివాలయ, వలంటరీ వ్యవస్థతో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే ప్రభుత్వాన్ని నడుతుపుతున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. జిన్నూరు గ్రామంలో సచివాలయం–2 పరిధిలో ప్రభుత్వ నిధులు సుమారుగా రూ.84లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయభవనం, రైతుభరోసా కేంద్రం భవనం, వెల్‌నెస్‌సెంటర్ భవనాలను నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి ఆధ్వర్యంలో గురువారం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అలాగే జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ, వలంటరీ వ్యవస్థ ద్వారా పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ఆదర్శంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. సభలో జమ్ము నిఖిలేష్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామంలోని జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులకు బహుకరించిన సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీకమీషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఏఎంసీ వైస్‌చైర్మన్ డీటీడీసీ బాబు, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, మండల కన్వీనర్ పితాని చిన్నా, ఏఎంసీ డైరెక్టర్‌లు జమ్ము మృత్యుంజయరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ఎంపీటీసీ కడలి పద్మావతి, ఉపసర్పంచ్ కాటం రామదాసు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: పేదలు లేని రాష్ట్ర నిర్మాణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని 32 గ్రామాలకు చెందిన 1148 లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల దస్తావేజుల పంపిణీ కార్యక్రమం వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో గురువారం స్థానిక తమ్మినీడి ఉమా నరసింహ కల్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, సర్పంచ్‌లు పాలంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన బీసీ డిక్లరేషన్ బూటకం



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ బీసీ నేతలు

పాలకొల్లు అర్బన్: బీసీ ఓట్లను దండుకుని మోసం చేయడం కోసం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్తంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించారని వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు బీసీ నాయకులు మండిపడ్డారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం పలువురు వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. పోడూరు వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంక్‌గా వినియోగించుకున్నారే తప్ప రాజకీయంగా ఏ పదవులు ఇవ్వలేదన్నారు. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా సీఎం జగన్ గుర్తించి చట్టసభలకు పంపించారన్నారు. సీఎం జగన్ వెంటే బీసీలంతా ఉన్నారన్నారు. జేసీఎస్ కన్వీనర్ మోర్త గిరీష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, కోరాడ శ్రీనివాసరావు, యడ్ల సత్యనారాయణ, గేదెల నరసింహరావు, నున్నబోయిన వెంకటేశ్వరరావు, కుక్కల బాలచంద్రన్, చినిమిల్లి గణపతిరావు, రుంకాని దుర్గారావు, దొమ్మేటి ఏడుకొండలు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు

నరసాపురం రూరల్: ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా సేవలందించడంలో వలంటీర్ల సేవలు ఎనలేనివని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వలంటీర్ల సేవలు ఎనలేనివి అని అన్నారు. కార్యక్రమంలో వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్రలుగా ఎంపికైన వారికి సన్మానం చేసి పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్మన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, సొసైటీ అధ్యక్షుడు షేక్ బులి మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు ఏడిదకోట సత్యనారాయణ, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భూసారపు జయప్రకాష్, దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అండ్రాజు చల్లారావు తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లను సత్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ

వలంటీర్లను చంద్రబాబు మభ్యపెడుతున్నారు



సిద్ధాంతంలో వలంటీర్లుతో అనురాధ

పెనుగొండ: వలంటీర్లపై నిన్న మొన్నటి వరకూ విషం చిమ్మిన చంద్రబాబు నేడు మాట మార్చి మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని ఎవరూ మోసపోవద్దని ఆచంట నియోజకవర్గ వలంటీర్లు కన్వీనరు కర్రి అనురాధా జోగి రెడ్డి అన్నారు. గురువారం పెనుగొండ, సిద్ధాంతంల్లో వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. సీఎం జగన్ అమలుచేసిన సంక్షేమాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లి వలంటీర్లు ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి వలంటీర్లపై ఇప్పటి వరకూ లేనిపోని అవాకులు చవాకులు పేలారన్నారు. వారికి వలంటీర్లు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, ఆకెట్టి చంటి, వైఎస్సార్ సీపీ మండల యువజన అధ్యక్షుడు సుంకర నాగబాబు పాల్గొన్నారు.

అందుబాటులోకి మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం

నరసాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన ఉపయోగం లేకుండా ఉన్న మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పడగొట్టి అక్కడ రూ.3.32 కోట్లుతో చేపట్టిన మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం పనులు పూర్తయ్యాయి. పనులు ప్రారంభించిన ఏడాది కాలంలోనే పూర్తి చేసి ఆడిటోరియంను వినియోగంలోకి తెచ్చారు. గురువారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన స్థలంలో నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ ఓపెన్‌ఎయిర్ థియేటర్ స్థానంలో ఓపెన్ ఆడిటోరియాన్ని నిర్మించామని చెప్పారు. పేద, మధ్యతరగతి వారు తక్కువ రుసుముతో ఇక్కడ ఫంక్షన్స్ చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, కామన బుజ్జి, షేక్ బులిమస్తాన్, వైకేఎస్, కావలి నాని, కాగిత సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

పాలకొల్లు అర్బన్: గ్రామ ప్రజలకు మెరుగైన పాలన అందించడం కోసం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం తిల్లపూడిలో గురువారం రాత్రి రూ.4 కోట్లతో జరిగిన పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు మెరుగైన పాలన అందించారన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి జరగలేదంటూ ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.

రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభం

తిల్లపూడి–బొబ్బనపల్లి గ్రామాలను కలుపుతూ గొంతేరు డ్రైయిన్‌పై సుమారు రూ.3 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు. రూ.25లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ పనులకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ నడపన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యునడపన గోవిందరాజుల నాయుడు, సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు నడపన చిన సత్యనారాయణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నడపన కృష్ణమూర్తి (సీఎం), ఏఎంసీ డైరెక్టర్ నడపన వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న గ్రంధి

శివశివ శంకర.. హరహర శంకర

పాలకొల్లు సెంట్రల్: నేడు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామ లింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ క్షీరారామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక అభిషేకాలు నిర్వహించనున్నారు. రాత్రి 8.35 గంటలకు జగజ్యోతి వెలిగిస్తారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామి వారికి మల్లన్న పాగా అలంకరిస్తారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నత్తారామేశ్వరం గ్రామంలో రామేశ్వర స్వామి, జుత్తిగ గ్రామంలోని సోమేశ్వరస్వామి,మల్లిపూడి గ్రామంలో అగస్త్యేశ్వరస్వామి కల్యాణోత్సవాలు గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయాల వద్ద చలువ పందిళ్లు వేసి స్వామివార్లను పెండ్లికుమారునిగా, అమ్మవారిని పెండ్లికుమార్తెగా చేసి, రాత్రి కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



పాలకొల్లు సెంట్రల్: పూల అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి గర్భాలయం

ఆకట్టుకున్న ఆచంటేశ్వరుని కల్యాణోత్సవం

పెనుగొండ: ఆచంటలో రామేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం వేకు జామునరామేశ్వర స్వామి కల్యాణం కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. పెనుగొండలోని శ్రీనగరేశ్వర మహిషాసురమర్ధనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం నగరేశ్వర స్వామికి అభిషేకంలు, మహిషాసురమర్దనీ, వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. సిద్ధాంతంలో పార్వతీ, నందీశ్వర స్వామివార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.



పెనుగొండ: ఆచంటలో రామేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

శివదేవునిచిక్కాలలో

పాలకొల్లు అర్బన్: ప్రముఖ వాయు త్రిలింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శివదేవునిచిక్కాలలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ శివదేవస్వామి వారి కల్యాణోత్సవం గురువారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. శ్రీ శివదేవస్వామి, శ్రీ పార్వతీ అమ్మవార్లకు వంశపారంపర్య ధర్మకర్తలు పిటకా వారి వంశీయులు, వేగేశ్నవారి వంశీయుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు.

మహిళా శక్తి అనంతం

నరసాపురం: మహిళా శక్తి అనంతమని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ అన్నారు. . గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల న్యాయసేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జడ్జి మాట్లాడుతూ మహిళలు కలసికట్టుగా ముందుకు వెళ్లాలన్నారు. కోర్టులో పనిచేసే మహిళా ఉద్యోగులు, సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహించి జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ వై.వరలక్ష్మి, జూనియర్ సివిల్‌జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్య నాయుడు కార్యదర్శి ఆర్‌జీ కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉన్న నలుగురు మహిళలను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ గుమ్మళ్ల వీరాస్వామి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు వెళుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 శర్మ, సామాజికవేత్త నిట్టల శైలజ, హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. విట్ కళాశాల ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ డా. శోభారాణిపాల్గొన్నారు.



నరసాపురం: మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లును సత్కరిస్తున్న దృశ్యం

సామాజిక సాధికారత సాధించాలి

పెనుగొండ: మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజ వేస్తూ సామాజిక సాధికారతను సాధించాలని పెనుగొండ సెక్టారు ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం.విజయకుమారి అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పెనుగొండ యర్రా నారాయణ స్వామి కాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద ర్యాలీ నిర్వహించి, మహిళలతో ప్రమాణం చేయించారు.